# అభివృద్ధి, సంక్షేమంపై చర్చ పెట్టాలి



జూలపల్లి వార్డు సభ్యులకు గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

పెద్దపల్లి, నవంబర్13: అరవై ఏండ్లలో గత ప్రభుత్వాలు, తొమ్మిదిన్నరేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఊరూరా చర్చపెట్టాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. ఆదివారం రాత్రి ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో సుల్తానాబాద్ మం డలం రేగడి మద్దికుంట, గొల్లపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకలు, గొల్లపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు నాగపురి లింగయ్య, ఉపాధ్యక్షులు గున్నాల శ్రీహరి, కోశాధికారి నాగపురి తిరుపతితో సంఘ సభ్యులు బీఆర్ఎస్‌లో చేశారు. వీరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేసీఆర్ భరోసా పేరుతో బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన మ్యానిఫెస్టో కరపత్రాలను గడప గడపకు అందించి, అందులోని అంశాలను ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ నాయకులకు సూచించారు.

### బీఆర్ఎస్‌లోకి నలుగురు వార్డు సభ్యులు

జూలపల్లి, నవంబర్ 13: మండలంలోని పెద్దపూర్, కుమ్మరికుంట గ్రామాలకు చెందిన నలుగురు వార్డు సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. సోమవారం పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో బీజేపీ, కాంగ్రెస్ నుంచి సీపెల్లి సుమలతాఆంజనేయులు, గడ్డమీది మహేశ్‌భాగ్యలక్ష్మి, తుమ్మ నాగరాజు, కుంట రాజిరెడ్డికి పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇక్కడ పార్టీ మండల గౌరవాధ్యక్షుడు కంది చొక్కారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంట రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ మేచినేని సంతోశ్‌రావు, ఎంపీటీసీ సభ్యుడు తమ్మడవేని మల్లేశం, నాయకులు సంకెండ్ల లక్ష్మణ్, మద్దెల స్వామి, ఆవుల అనిల్ పాల్గొన్నారు.

### దాసరికి జైకొట్టిన గంగపుత్రులు..

పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగపుత్రులు పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డికి జైకొట్టారు. సోమవారం వీరందరూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ సమక్షంలో గ్రామంలో సమావేశమై కారు గుర్తుకు ఓటేయాలని తీర్మానించారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సాకారం కానున్నాయని పేర్కొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి గుజ్జుల వర్గీయులు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్13: కాల్వశ్రీ రాంపూర్ మండలానికి చెందిన బీజేపీ నేత గుజ్జుల రామకృష్ణారెడ్డి వర్గీయులు ఆ పార్టీకి రాజీనామా చేశారు. సోమవారం పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మనోహర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. కాల్వశ్రీరాం పూర్ పీఏసీఎస్ డైరెక్టర్ జంగ శ్రీనివాస్‌రెడ్డి పెగడపల్లి ఉప సర్పంచ్ జంగ సుఖేందర్‌రెడ్డి, కాల్వశ్రీరాంపూర్ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ జంగ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జంగ సుధాకర్‌రెడ్డి, జంగ తిరుపతిరెడ్డి, కాసం భూం రెడ్డి, జంగ రమణారెడ్డి, రామగిరి నర్సింహాచారి, మూల రాజిరెడ్డి, మూల రాజు, పత్తి బండరెడ్డి, పత్తి వెంకట్‌రెడ్డి, జంగ కుమార్‌రెడ్డి, కుక్క రాజేశంకు దాసరి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఇక్కడ ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొడుగు రాజ్‌కుమార్, కాల్వశ్రీ రాంపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కామిడి సంధ్యా వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ సుముఖం నిర్మల మల్లారెడ్డి, ఆర్బీఎస్ గ్రామ కోఆర్డినేటర్ జంగ రమణారెడ్డి, నాయకులు గోళి సత్యనారాయణరెడ్డి, పింగిళి మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు. అలాగే పెగడపల్లి మాజీ సర్పంచ్ నక్కల రాజమల్లు, పీఏసీఎస్ డైరెక్టర్ మేకల శ్రీనివాస్, యాదవ సంఘం అధ్యక్షుడు పెంట రాజేశం, యూత్ కాంగ్రెస్ నేత పెంట రవి, వార్డు సభ్యులు వీరగోని భాస్కర్, దూలం రాజు, రాజేశ్‌ఖన్నా, పెంట చందు, సీనియర్ నాయకులు చలిగంటి రాం చంద్రం, చలిగంటి హనుమంతు, కొంకటి శ్యాం, కొయ్యడ అరవింద్ బీఆర్ఎస్‌లో చేరారు.

# బీఆర్ఎస్‌లోకి చేరికల వెల్లువ



రామగుండం : బీఆర్ఎస్‌లో చేరిన జనగామ గ్రామస్థులతో ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

గోదావరిఖని, నవంబర్ 13: రామగుండం 9వ డివిజన్ జనగామకు చెందిన 500 మంది బీఆర్ఎస్‌లో సోమవారం చేరారు. పెద్దలు, యువకులు ఆర్కుటి శ్రీనివాస్, గుమ్ముల నరేశ్, సిద్ధ సదన్, మోరం రమేశ్, మాకం పద్మ, మేకల శ్రీనివాస్, బీమ చక్రవర్తి, బోడ బాపు, మారం లత, పెరక జయి, పెరిక రాజవ్వ, కుక్కల నితిన్, శంకర్ రావు, పెదక నారాయణ, పెరడ విజయ, గంగూరి భారతి, రామరావేని విజయ, నడిపెల్లి సామ్రాజ్యం, నూతి శ్రీనివాస్, నూతి జన్మాదన్, సిలోజు శ్రీనివాస్, సంపత్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకుడు పులి వెంకటేశ్వర్లు ఉన్నారు. రాణా ప్రతాప్ యూత్ సభ్యులు మల్లికార్జున్, దాతు రాజబాబు, ఊదరి కనకయ్య, గంగోజు కుమార స్వామి, మేకల రామలింగు, మేకల సంపత్, కుక్కల చంద్రమొగిలి, మల్లెపల్లి రాజంతోపాటు జనగామ యూత్ సభ్యులు పారుపెల్లి భాగ్యరాజు, ఐత సాయి, విశ్వతేజ, ఇరుగురాల నవీన్, సురిమల్ల సాయికిరణ్, శివ, జనగామ శ్రావణ్, విష్ణువర్ధన్, సంజయ్, జలంపల్లి లక్ష్మణ్, మారుతి సాయి, వినయ్, మేకల అరవింద్‌లు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై యువకులు అందరు పార్టీలో చేరుతున్నారన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం జనగామ ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జనగామ కవిత సరోజని, జనగామ నర్సయ్య, తోకల రమేశ్, చంద్రయ్య, కలవేన రవీందర్, శంకర్, రాజమొగిలి, కృష్ణమూర్తి, అంజయ్య, రాజబాబు, సాయిలు, రాజు, సదన్, ముత్యాల రమే శ్, పులి రాయమల్లు, రవీందర్, శ్రీనివాస్, కొండ రవీందర్, సిద్ధ తిరుపతి, గట్టయ్య పాల్గొన్నారు.

### 26వ డివిజన్‌లో 50 కుటుంబాల మద్దతు

రామగుండం 26వ డివిజన్‌కు చెందిన లూర్దు నగర్‌లో 50 కుటుంబాలు ఆదివారం బీఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించారు. డివిజన్ పెద్ద మనుషులు సుధాకర్ రెడ్డి, జయ ప్రతాపరెడ్డ, జయరాజ్, సుధీర్ రెడ్డిలు పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే చందర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. 26వ డివిజన్ ఇన్‌ఛార్జి అడప శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అభిషేక్ రావు, చింతల సాయి, యశ్వంత్ రెడ్డి, హరీష్ రెడ్డి, మారుతి, సత్యనారాయణ,తానిపర్తి గోపాల్ రావు, సత్యప్రసాద్, తిరుపతి, రత్నాకర్ పాల్గొన్నారు.

### మైనార్టీలంతా కోరుకంటి వైపు నిలవాలి

ముస్లిం మైనార్టీలందరూ ఏకమై బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ వైపు నిలువాలని బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ జమాలొద్దీన్ కోరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ పాలనలోనే ముస్లిం మైనార్టీలకు న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి ముస్లింలను అణగదొక్కేందుకే యత్నిస్తున్నదని ఆరోపించారు. రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ గతంలో బాబ్రీ మసీదు కూల్చివేతలో పాల్గొన్నట్లు విమర్శలు ఉన్నాయన్నారు. ముస్లిం యువత ఆలోచించాలని కోరారు. సమావేశంలో అక్బరుద్దీన్, రఫీక్, జావిద్ పాషా, హమీద్, సర్వర్, అక్బర్, ఫయాజ్, ఇమ్రాన్ ఉన్నారు.

# 14 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

పెద్దపల్లి, నవంబర్13(నమస్తే తెలంగాణ): పెద్దపల్లి జిల్లా పరిధిలోని పెద్దపల్లి, మంథని, రామగుండం నియోజక వర్గాల్లో 89 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా, స్క్రూటీనిలో 14 మంది నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. 75 మంది అభ్యర్థుల నామినేషన్లు అంగీకరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 30 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, ఐదు నామినేషన్లు తిరస్కరించామని పెద్దపల్లి ఆర్వో మధుమోహన్ తెలిపారు. బీజేపీ నుంచి కొలిపాక శ్రీనివాస్, బీఆర్ఎస్ తరుపున చిట్టిరెడ్డి మమత బీ ఫాం సమర్పించనందున, స్వతంత్రులుగా నామినేషన్ దాఖలు చేసిన ఉప్పుల సంపత్, ఎడవెల్లి చంద్రారెడ్డి, అబ్దుల్ ఖలీద్ సరైన పత్రాలను సమర్పించనందున రిజెక్ట్ చేశామని వెల్లడించారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా దాసరి మనోహర్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి చింతకుంట విజయరమణారావు, బీజేపీ అభ్యర్థిగా దుగ్యాల ప్రదీప్‌కుమార్, బీఎస్పీ నుంచి దాసరి ఉష, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా బచ్చలి ఆమని, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా గాగిరెడ్డి దిలేశ్వర్‌రెడ్డి, అలియెన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ నుంచి గూడూరి సతీష్ కుమార్, న్యూ ఇండియా పార్టీ అభ్యర్థిగా జనగామ తిరుపతి, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దొంతరవేణ రాజ్‌కుమార్, జై స్వరాజ్ పార్టీ అభ్యర్థిగా బోదాసు రాజయ్య, స్వతంత్రలుగా ఆకుల స్వామి, కారపూరి నరేశ్‌కుమార్, కొక్కిస దేవేందర్ గౌడ్, కందుల సదానందం, గుంటి కుమార స్వామి, చిలుక ఆనంద్, చింతపండు అనిల్, నల్ల మనోహర్‌రెడ్డి, నూకల నవీన్, పొన్నాల సతీష్, పెద్దపల్లి శ్రవణ్, పెండ్యాల సురేందర్, బూర్ల సంతోష్, భూతగడ్డ నరేశ్, రెడ్డి వేణుగోపాల్ నామినేషన్లు అంగీకరించారు. రామగుండంలో 31మంది అభ్యర్థులు 51 నామినేషన్లు దాఖలు చేశారు. ఐదు రిజెక్ట్ అయ్యాయని అదనపు కలెక్టర్, రామగుండం ఆర్వో జె అరుణ శ్రీ తెలిపారు. జై మహాభారత్ పార్టీ తరుపున గంద్ర విజయ లక్ష్మి, స్వతంత్రులుగా మర్క వెంకటేశ్వర్లు, దాసరి కోటేశ్వర్‌రావు, పెద్దపల్లి సాయికుమార్, తమ్మనవేని రాజ కొమురయ్య నామినేషన్లు రిజెక్ట్ చేశారు. బీఆర్ఎస్ నుంచి కోరుకంటి చందర్, కాంగ్రెస్ అభ్యర్థిగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాగూర్, బీజేపీ అభ్యర్థిగా కందుల సంధ్యారాణి, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా అంబటి నరేశ్ యాదవ్, ప్రజారాజ్య సమితి అభ్యర్థిగా దూట రాజు, తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థిగా గొర్రె రమేశ్, ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా మంచికట్ల దయాకర్, జన శంఖరావం పార్టీ అభ్యర్థిగా పారువెల్లి జీవన్‌రావు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి పెరుమాండ్ల వేద భూషణ్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా పులిపాక రాజ్‌కుమార్, అలియెన్సీ ఆఫ్ డెమోక్రటీక్ రీఫామ్స్ పార్టీ అభ్యర్థిగా సామల అరవింద్, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ అభ్యర్థిగా శీలం శ్రీనివాస్, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా తమ్మేన మన్మోహన్, న్యూ ఇండియా పార్టీ అభ్యర్థిగా వేముల అశోక్, స్వతంత్ర అభ్యర్థులు బొదాసు చంద్రశేఖర్, గుడిమల్ల కీర్తికాంత్, గజ్జెల్లి వెంకటేశ్వర్‌రావు, కాంపెల్లి రఘుబాబు, లింగాల శంకర్, మహమ్మద్ షకీర్ బాబా, నీరటి శంకర్, నెలకంటి రాము, ఇరుకుల్ల రాజ నర్సయ్య, పెద్దపల్లి సందీప్, ఈదునూరి ప్రశాంత్, సోమారపు సత్యనారాయణ నామినేషన్లు అంగీకరించారు. మంథని నియోజకవర్గంలో 28 మంది అభ్యర్థులు 48 నామినేషన్లు దాఖలు స్క్రూటీనిలో నాలుగు తిరస్కరించామని మంథని రిటర్నింగ్ అధికారి వీ హనుమా నాయక్ తెలిపారు. బీఆర్ఎస్ తరుపున నామిషనేషన్ దాఖలు చేసిన పుట్ట శైలజ, బీఎస్పీ తరపున నామినేషన్ వేసిన చల్ల సుజాత ఆయా పార్టీల బీ ఫారాలు సమర్పించినందున తిరష్కరించామని, స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ వేసిన చంద్రపట్ల రాంరెడ్డి, రొడ్డ వంశీ కృష్ణ సరైన పత్రాలు సమర్పించనందున రిజెక్ట్ చేశామని రిటర్నింగ్ అధికారి వెల్లడించారు. బీఆర్ఎస్ నుంచి పుట్ట మధూకర్, కాంగ్రెస్ అభ్యర్థిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీజేపీ అభ్యర్థిగా చంద్రుపట్ల సునీల్ కుమార్, బీఎస్పీకి మద్దతుగా చల్లా నారాయణ, ధర్మ సమాజ్ పార్టీ నుంచి చిట్యాల శ్రీనివాస్, అల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా అజిత్ కమార్ సాగి, అలియెన్స్ ఆఫ్ డెమెక్రటిక్ రిఫార్మ్స్ పార్టీ అభ్యర్థిగా ఆర్ల నాగరాజు, ఆబాద్ పార్టీ అభ్యర్థిగా కోండ మహేందర్, ప్రజా రాజ్య సమితి పార్టీ అభ్యర్థిగా దుర్గం నాగేశ్వర్ రావు, యుగ తులసి పార్టీ అభ్యర్థిగా మాచిడి సుజిత్ గౌడ్, తెలంగాణ లెబర్ పార్టీ అభ్యర్థిగా ఇరుగురాల సంతోష్, భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నూనె సంజీవ్, స్వతంత్రులుగా అరికిల్ల రామకృష్ణ, పోతుల అన్వేష్, చల్లా లక్ష్మణ్, నాగినేని జగదీశ్వర్‌రావు, నూనె రాజేశం, పోతుల రాజేష్ ఖన్న, గట్టు కిషన్ రావు, మాడెం వెంకటేశ్, గోరిగె కిరణ్ కుమార్, రాణవేని లక్ష్మన్, ఆయిలి సతీష్, బుట్టి దామోదర్ నామినేషన్ అంగీకరించారు.

# కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని ప్రచారం



ధర్మారం : ధర్మారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,నవంబర్13:ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పక్షాన ధర్మారం మండలంలోని పలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా కానంపల్లి గ్రామంలో పార్టీ మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్ రెడ్డి,పార్టీ నాయకులు గుర్రం తిరుపతి గౌడ్,ఐత వెంకట స్వామి,వేల్పుల తిరుపతి యాదవ్ పార్టీ కార్యకర్తల అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు.ధర్మారంలో జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఎంపీటీసీ-1 తుమ్మల రాంబాబు,ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు,క్లస్టర్ సభ్యుడు దేవి రాజలింగయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు బాస తిరుపతి రావు అధ్వర్యంలో అన్ని వీధుల్లో తిరిగి ఈశ్వర్ కారు గుర్తుకు ఓటేయాలని ఆయన కోరారు.పార్టీ మ్యానిఫెస్టో పత్రాలను ప్రజలకు వివరించారు. సాయంపేట, గోపాల్‌రావుపేట గ్రామాలలో దివ్యాంగుల సంఘం మండలాధ్యక్షుడు రాచమల్ల సత్యం అధ్వర్యంలో దివ్యాంగుల ఇండ్లకు తిరిగి మంత్రి ఈశ్వర్ పక్షాన కారుకు ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ బోర్డు సభ్యుడు జైన రాజమౌళి, పార్టీ పట్టణ అధ్యక్షురాలు దేవి లావణ్య,వార్డు సభ్యుడు అనవేని మహేందర్,పార్టీ నాయకులు రాగుల చిన్న మల్లేశం, దేవి అజయ్,గంధం తిరుపతి,నార ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### కొప్పులకు మద్దతు ప్రకటించిన న్యూకొత్తపల్లి నేతకాని కులస్తులు

ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి నేతకాని కులస్థులు మంత్రి ఈశ్వర్‌కు మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. దీపావళి పండుగ రోజున ఆ గ్రామంలో నేతకానీ సంక్షేమ సంఘము జిల్ల అధ్యక్షుడు దుర్గం రవీందర్ అధ్వర్యంలో ప్రత్యేకంగా సమావేశంను నిర్వహించారు.ఈ ఎన్నికల్లో ఈశ్వర్‌కు మద్దతుగా నిలిచి ఓటేస్తామని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పిప్పల గంగాధర్ నేత,ధర్మారం మండల అధ్యక్షుడు రాగుల మల్లేశం, ధర్మపురి మండల ఇన్‌చార్జి ముడిమడుగు శ్రీనివాస్, ధర్మారం ప్రధానకార్యదర్శి గోగు దేవేందర్, వెల్గటూర్ మండలం అధ్యక్షులు తాళ్లపల్లిసత్యనారాయణ పాల్గొన్నారు.